

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 66 | గురువారం 18, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## పార్టీ బాగుంటే

# అందరం బాగుంటాం









రాజంపేట(ప్రజా సీమ) పార్టీ బాగుంటే మనం బాగుంటామని, విభేదాలు వీడి పార్టీ పటిష్టతకు చేయాలని,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు టిడిపి నాయకులకు సూచించారు. బుధవారం నాడు రాజంపేట పట్టణం నవీన్ చంద్ర కళ్యాణమండపం నందు పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు తో కలిసి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగాచమర్తి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పై వైకాపా చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని పార్టీ క్యాడర్ కి జగన్ మోహన్ రాజు దిశా నిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని చమర్తి వివరించారు.కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతున్నాయని,ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త ప్రణాళి కలతో ముందుకెళ్తున్నారని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువతను మోసం చేసిందని చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శిం చారు. అంతర్గత విభేదాలను పక్కనపెట్టి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని చమర్తి హెచ్చరిం చారు. అదేవిధంగా నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు మాట్లాడుతూ అనుమతి లేకుండా ఎటువంటి నిర్వహించరాదని, అట్ల నిర్వహించిన ఎడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అంతకు ముందు మండలం, క్లస్టర్, గ్రామ,బూత్ స్థాయిలో పార్టీ పటిష్టత, బలోపేతంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించి పలు సలహాలు,సూచన లు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు/ మార్కెట్ కమిటీ చైర్మన్లు/ సింగల్ విండో చైర్మన్లు/ మండల అధ్యక్షులు/ పట్టణ అధ్యక్షులు/ప్రధాన కార్యదర్శులు / యూనిట్ ఇన్చార్జులు/ క్లస్టర్ ఇన్చార్జులు/గ్రామ అధ్యక్షులు /బూత్ కన్వీనర్లు/అనుబంధ సంఘాల అధ్యక్షులు/నాయకులు/కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**- విభేదాలు వీడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**
**- అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం**
**- వైకాపా అసత్య ప్రచారాలను తిప్పికొడదాం**
**- చమర్తి జగన్ మోహన్ రాజు**
**- పార్టీ అనుమతి లేనిదే సమావేశాలు నిర్వహించరాదు**
**- నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబు**
**- ఘనంగా తెదేపా నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం**





## ప్రజలకు పోలీసు సేవలు

# మరింత చేరువ

### -పుల్లంపేటలో సర్కిల్ కార్యాలయం ప్రారంభం





పుల్లంపేట (ప్రజా సీమ) : దూర ప్రాంత ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో పుల్లంపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూలి, జిల్లా పునర్విభజన అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని రెండు సర్కిళ్లూ రైల్వే కోడూరు పట్టణంలోనే కొనసాగుతున్నాయని, దీంతో పుల్లంపేట, పెనగలూరు, ఓబుళవారిపల్లి మండలాల ప్రజలు పిటిషన్లు, పరిపాలనా పనుల కోసం రైల్వే కోడూరు వెళ్లాల్సి వస్తోందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పుల్లంపేటలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అందుబాటులో ఉండడంతో పుల్లంపేట, పెనగలూరు, ఓబుళవారిపల్లి, చిట్వేల్ పోలీస్ స్టేషన్ల పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, ఫిర్యాదుల స్వీకరణ, విచారణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందన మరింత వేగవంతం అవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలందించడమే లక్ష్యమని, ప్రజల భద్రత, శాంతి భద్రతల విషయంలో రాజీ లేదని స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి వేగంగా చట్టపరమైన చర్యలు చేపడతామని, ప్రజలు నిర్భయం గా పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవి మనోహ రాచారి, ఏ.శ్రీనివాస రావు, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాస రావు, ఎన్‌బీ ఇన్‌స్పెక్టర్ విక్రమ్, పుల్లంపేట సీఐ శ్రీనివాన్, కోడూరు టౌన్ సీఐ చంద్రశేఖర్, రేణిగుంట,గాజులమండ్యం సీఐ లు,ఎస్ఐలు,సిబ్బందిపాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు సార్ మా మొర ఆలకించండి

## - నాడు పడిన కష్టానికి కనీస గుర్తింపు కరువైంది
## - తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆవేదన



మదనపల్లె (ప్రజా సీమ) : ముఖ్యమంత్రి చంద్రబాబు సార్ మా మొర ఆలకించాలని,నాడు పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తాము పడ్డ కష్టానికి నేడు కనీస గుర్తింపు కరువైందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా బుధవారం పొన్నేటిళ్యం పంచాయతీ,పనసమాకుల పల్లెకి చెందిన పార్టీ సీనియర్ నేత గూని వెంకట్రమణ నాయుడు (జీవి నాయుడు) విలేకరులతో మాట్లాడుతూ వైకాపా అధికారంలో ఉన్నప్పుడు వారి దౌర్జన్యాలు,అరాచకాలపై పోరాటం చేసినందుకు తనపై అనేక అక్రమ కేసులు బనాయించారని,ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా తంబళ్లపల్లె,మదనపల్లి, పుంగనూరు నియోజకవర్గాల పర్యటనకు విచ్చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైకాపా అల్లరి మూకలు దాడికి పాల్పడితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారన్నారు.ఆ కేసులలో భాగంగా తాను 69 రోజులు జైలు జీవితం గడిపానని ఆవేదన వ్యక్తం చేశారు.తనకు నలుగురు ఆడపిల్లలు ఉన్నారని తాను జైలులో ఉన్న రోజులలో వారు మనోవేదనకు గురయ్యారన్నారు. 2024లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రభంజనం సృష్టించగా మదనపల్లి ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా రెండోసారి విజయం సాధించి చరిత్ర సృష్టించారన్నారు.ఆయన సారథ్యంలో జరిగిన ప్రభుత్వ,పార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందన్నారు.అందులో భాగంగా మైటీడీపీ యాప్ వినియోగంలో నియోజకవర్గంలో 8వ స్థానం,రాష్ట్రస్థాయిలో 560 ర్యాంకు పొందినట్లు తెలిపారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనకు అన్నివిధాల సహాయ,సహకారాలు అందించారని తన నివాసానికి వచ్చి మా కుటుంబ సభ్యులతో అనేకమార్లు ముచ్చటించి అండగా ఉంటానని హామీ ఇచ్చారన్నారు.ఎమ్మెల్యే తనపై చూపుతున్న అభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.తాను టిడిపి పాలఏకరి విభాగంలో చురుకుగా పాల్గొంటున్నానని,నా శ్రమను గుర్తించి పార్టీ అధిష్టానం నామినేటెడ్ పదవి కేటాయిస్తుందని ఆశాభావంతో ఉన్నానన్నారు.కనీసం మా కుటుంబం నివసించడానికి మంచి ఇళ్లు లేదని,రేకులు వేసుకొని జీవిస్తున్నామని,పార్టీ పెద్దలు తన ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు కష్టపడ్డ కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందని పదేపదే సమావేశాల్లో చెప్పడం నా నమ్మకానికి బలం చేకూర్చుతోందన్నారు.పార్టీలో తనకు అన్నివిధాలా సహకరిస్తున్న ఎమ్మెల్యే,ఇతర నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.తనలాగే చాలామంది అంకితం భావంతో పనిచేసిన నాయకులు,కార్యకర్తలు లోలోపల ఎంతో బాధపడుతున్నారని వారందరికీ పార్టీ అధిష్టానం భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈనెల 20న మదనపల్లి నియోజకవర్గంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను ఐకమత్యంతో దిగ్విజయం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# మిట్స్ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల అద్వితీయ ప్రతిభ

## - మైక్రో మొబిలిటీ ఈ-ట్రైక్ వాహనం రూపకల్పన
## - అభినందించిన ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి




మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు మెకానికల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కె.పునీత్ కుమార్,బి.హర్ష వర్ధన్,ఆర్.జీవన్ కుమార్,ఎస్.సుహెల్ మరియు ఎం.సంతోష్ కుమార్‌లు పట్టణ ప్రాంతాల్లో చివరి మైలు (లాస్ట్ - మైల్) రవాణా సవాళ్లకు సుస్థిర పరిష్కారంగా మైక్రో మొబిలిటీ ఈ-ట్రైక్ అనే వినూత్న విద్యుత్ వాహనాన్ని అభివృద్ధి చేశారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.

ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితమైన,తక్కువ వ్యయంతో కూడిన ఈ మూడు చక్రాల వాహనం కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతోపాటు ప్రజలకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాన్ని అందించేలా రూపకల్పన చేయబడిందని తెలిపారు. 1000 వాట్ల బి.ఎల్.డి.సి మోటార్ మరియు 48 వోల్ట్ లిథియం-అయాన్ బ్యాటరీతో పనిచేసే ఈ వాహనం,ఒక్కసారి పూర్తి ఛార్జ్‌తో సుమారు 45 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు.మూడు చక్రాల స్థిరమైన నిర్మాణం కారణంగా ఇది ముఖ్యంగా వృద్ధులు మరియు ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులకు మరింతఅనుకూలంగాఉంటుందన్నారు.క్యాంపస్‌ల,రిసార్ట్‌లు,టౌన్‌షిప్‌లు,ఆసుపత్రులు మరియు ఇతర గేటెడ్ ప్రాంగణాల్లో అంతర్గత రవాణా అవసరాల కోసం రూపొందించిన ఈ ఈ-ట్రైక్‌ను సుమారు రూ. 35,000 వ్యయంతో అభివృద్ధి చేశారన్నారు.తక్కువ ధరలో సమర్థవంతమైన రవాణా పరిష్కారాన్ని అందించే ఈ నమూనాను భవిష్యత్తులో స్టార్టప్ ద్వారా వాణిజ్య ఉత్పత్తిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యాన్ని విద్యార్థులు వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టుకు మార్గదర్శకత్వం వహించిన మెంటార్ పి.ఎం.డి రిజ్వాన్ అలీ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.భాస్కరన్ విద్యార్థుల సృజనాత్మకత,సాంకేతిక నైపుణ్యం మరియు ఆవిష్కరణాత్మక దృక్పథాన్ని ప్రశంసించారు.పర్యావరణ అనుకూలమైన,అందరికీ అందుబాటులో ఉండే మరియు సుస్థిర రవాణా భవిష్యత్తుకు దోహదపడే విద్యార్థి నేతృత్వంలోని ఆవిష్కరణగా ఈ మైక్రో మొబిలిటీ ఈ-ట్రైక్ నిలుస్తోందన్నారు.నూతన ఆవిష్కరణ చేసిన విద్యార్థులను మరియు సహకరించిన అధ్యాపకులను మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల మరియు అధ్యాపకులు అభినందించారు.

# ఇద్దరు అంతరాష్ట్ర చైన్ స్నాచింగ్ నిందితులు అరెస్ట్

## -11 తులాల బంగారు, కేటీఎం బైక్ స్వాదీనం
## -రాజంపేట ఏఎస్పీ రామ్నాథ్ హెగ్డే







సిద్దవటం( ప్రజా సీమ):ఇద్దరు అంతరాష్ట్ర చైన్ స్నాచింగ్ నిందితులు అరెస్ట్ చేసి 11 తులాల బంగారు స్వాదీనం చేసుకున్నట్లు రాజంపేట ఏఎస్పీ రామ్నాథ్ హెగ్డే తెలిపారు. సిద్దవటం పోలీస్ స్టేషన్లో బుధవారం రాజంపేట ఏఎస్పీ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భాకరాపేట వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలో అనుమానాస్పదంగా ఉన్న ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. దీంతో వారు తప్పించుకునేందుకు ప్రయత్నించగా వారిని ఎస్సై హారిక, హెడ్ కానిస్టేబుల్ అంజీ నాయక్, హోం గార్డు ప్రదీప్ కుమార్ లు వెంబడించి వారిని అదుపులోకి తీసుకొని వీరిని విచారించగా సిద్దవటం క్రైం నెంబర్ 53/2025, ఒంటిమిట్ట క్రైం నెంబర్ 65/2025, 136/2025, చిత్తూరు జిల్లా బంగారుపాలెం క్రైం నెంబర్ 66/2026, తిరుపతి జిల్లా భాకరపేట క్రైం నెంబర్ 10/2026, తమిళనాడు రాష్ట్రంలోని మహాలింగాపురంలో క్రైం నెంబర్ 86/2026, తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ పోలీస్ స్టేషన్ లలో క్రైం నెంబర్ 289/2026 కేసులతో పాటుగా గతంలో 15 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు అంగీకరించారన్నారు. నిందితులు వారి వద్ద నుంచి 11తులాల బంగారు, ఏపీ40 జేఈ 6759 నెంబరు గల కేటీఎం ద్విచక్ర వాహనం, 2 వేలు నగదును స్వాదీనం చేసుకున్నామన్నారు. నిందితులు ప్రధానంగావృద్ధ మహిళలు, ఒంటరిగా ప్రయాణించే మహిళను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్ లు, దొంగతనాలు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. అద్దెకు తీసుకున్న మోటర్ సైకిళ్లను ఉపయోగించడం, నకిలీ నెంబర్ ప్లేట్లు అమర్చడం, హెల్మెట్లు, మాస్కులు ధరించి పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించినట్లు తెలిసిందన్నారు. తమిళనాడు రాష్ట్రం తిరుచిరాపల్లి కి చెందిన వెంకటేష్ బాలమురుగన్, తమిళనాడు రాష్ట్రం రామనాథపురం జిల్లా కు చెందిన ముత్తుపాండి ముత్తు రామలింగం అనే నిందితులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, కడప సీసీఎస్ సీఐ హాజీ వలి, సిద్దవటం ఎస్సై హారిక, ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు, సిద్దవటం ఏఎస్ఐ సుబ్బరామ చంద్ర, సిద్దవటం, ఒంటిమిట్ట, సీసీఎస్ పోలీసులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు శరవేగంగా ఏర్పాట్లు

## - అధికారులతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పరిశీలన





మదనపల్లె (ప్రజా సీమ) : జూన్ 20న శనివారం మదనపల్లి పట్టణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించనున్న ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో లబ్ధిదారుల ఇంటిని,నెహ్రూ మున్సిపల్ స్కూల్ సమీపంలోని అంగన్వాడి కేంద్రాన్ని,బెంగళూరు రోడ్ నందు పార్కింగ్ ప్రాంతంతో పాటు జలధార కార్యక్రమంలో పాల్గొనున్న వెంకటమ్మ చెరువు,కదిరమ్మ చెరువు తదితర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,సీఎమ్ఓ కార్యాలయ అధికారి ప్రహల్లాదలతో కలిసి బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ 20న మదనపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిచున్న నేపథ్యంలో ఏర్పాట్లును పరిశీలించి,కార్యక్రమాల నిర్వహణ పట్ల అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు.సభా వేదిక,ప్రజాదర్బార్,ఇతర కార్యక్రమాల ప్రాంతాలను క్షుణంగా పరిశీలించడం జరిగిందని ఈ సాయంత్రం,జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను ప్రకటిస్తారని తెలిపారు.ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు తెలుగు తమ్ముళ్లు పెద్దఎత్తున తరలి రావాలని,మహిళలు,రైతులు విద్యార్థులు తమ అభిమాన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ.ఈ అరవింద దేవి,ఏపీ ట్రాన్స్ కో డిఈ గంగాధర్,పంచాయతీరాజ్ ఈఈ,వెలుగు పిడి,ఐసిడిఎస్ పిడి,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,గంగారపు రామ్మూర్తి నాయుడు,మాజీ సర్పంచ్ ప్రభాకర్,ఏఎంసీ డైరెక్టర్ శంకర్ నాయుడు,శ్యామలమ్మ,నవీన్ చౌదరి,బాలు స్వామి,శ్రీకాంత్ రెడ్డి,జెసిబి వేణు,సురేందర్ రెడ్డి,చిప్పిలి గురునాథ్ యాదవ్,ఆదిల్,ఆర్ఎస్ షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయండి


## - పార్టీలకు అతీతంగా ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలి - తెలుగుదేశం సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ పిలుపు



మదనపల్లె (ప్రజా సీమ) : ఈనెల 20వ తేదీ న అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటిస్తారని టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.బుధవారం నిమ్మనపల్లి కూడలిలో గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మదనపల్లె జిల్లా ఏర్పాటుకు హామీ ఇచ్చి,ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రబాబు నాయుడు దశాబ్దాల కల అయిన మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించి ఇక్కడ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజనలో మదనపల్లికి చోటు కల్పించకపోవడంతో తెలుగుదేశం పార్టీతోపాటు వామపక్షాలు,ఇతర పార్టీలు మదనపల్లి జిల్లా కోసం ఉద్యమించాయని గుర్తుచేశారు.అయితే జిల్లా కేంద్రంగా మదనపల్లి ఏర్పాటైనప్పటికీ కొన్ని సమస్యలు అలాగే మిగిలిపోయాయన్నారు.ముఖ్యంగా మదనపల్లి పట్టణంలో రోడ్ల విస్తరణ,మదనపల్లి నుండి రామసముద్రం,నిమ్మనపల్లెలకు డబుల్ రోడ్డు నిర్మాణం,చారిత్రాత్మక బీటీ కళాశాలను యూనివర్సిటీగా ప్రకటించడం,మధ్యలో ఆగిపోయిన మెడికల్ కళాశాల పనులను తిరిగి ప్రారంభించడం,బహుదా ప్రాజెక్టును నీటితో నింపడం,హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం ద్వారా నియోజకవర్గంలోని అన్నిచెరువులను పూర్తిస్థాయిలో నింపడం వంటి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ద్వారా వాటిని సాధించుకోవాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందన్నారు.అదేవిధంగా చీకలబైలు వద్ద జలధార కార్యక్రమానికి ముఖ్యమంత్రి భూమిపూజ చేస్తారని,అనంతరం అక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సభకు కూటమి నాయకులు,కార్యకర్తలు,నియోజకవర్గంలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జ్యోతి గ్రామంలో సర్ ప్రోగ్రాం లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి





సిద్ధవటం (ప్రజా సీమ ): సిద్ధవటం మండలంలోని జ్యోతి గ్రామంలో లోని బూత్ నెంబర్ 10 లో బి ఎల్ ఓ. బి ఎల్ ఎ లతో కలిసి సర్ ప్రోగ్రాం లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన గణన ఫారం ఓటరుకు ఇవ్వడము జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషనర్ తీసుకున్న ఈ నిర్ణయం వలన ఓటర్ లిస్టును ప్రక్షాళన చేయడంతోపాటు దొంగ ఓట్లు చనిపోయిన ఓట్లు గ్రామాల్లో లేని ఓట్లు అన్ని తొలగిపోయి నిజమేనా ఓటర్ల లిస్టు తయారు చేయడమే ఈ సర్ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు బి ఎల్ ఏ లు బి ఎల్ ఎ లు తదితరులు పాల్గొన్నారు

## తమ కుటుంబసభ్యుల ఓట్లే గల్లంతయ్యాయి !

### -మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు.



రైల్వే కోడూరు ( ప్రజా సీమ ): తిరుపతి జిల్లా కోడూరు పట్టణంలోని రంగనాయకులపేట, ఆంజనేయ స్వామి గుడి వీధి, రంగనాయకులపేట, పియస్ నెం 80, 82,91,బూత్ ల నందు జరుగుతున్న సర్ ప్రక్రియ సరళిని స్వయంగా పర్యవేక్షించిన వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి కొరముట్ల శ్రీనివాసులు. వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి పరిశీలిస్తూ గడప గడపకు తిరుగుతూ బిఎల్ఏలకు సూచనలు చేశారు వైఎస్ఆర్సిపి సానుభూతిపరుల ఓట్లు ఒక్కటి కూడా తొలిగి పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారికి తెలియజెప్పారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లతో మాట్లాడుతూ వారి దగ్గరున్న ఏమిమేషన్ ఫారాలను తీసుకొని పరిశీలించారు. అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ నెలరోజుల పాటు తమ తమ ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించుకుని మ్యాపింగ్ సరిచేసుకుని, చూసుకోవాలని,టిడిపి వాళ్ళు ప్రతి ఒక్క వార్డులో 50 తగ్గకుండా వైఎస్ఆర్సిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించే విధంగా టార్గెట్ పెట్టుకొని ఉన్నారని ఓటర్ల యొక్క సమాచారాన్ని వాళ్లకు సంబంధించిన ఐటీడీపీ యాప్ లో బంధించి ఆ తరువాత ఆ డేటాను అంతా సేకరించి అందులో ఉన్న వైఎస్ఆర్సిపి ఓట్లు తొలగించే విధంగా ఈ సర్ ప్రక్రియలో వాళ్లు అవకతవకలు చేయాలని చూస్తున్నారని ప్రతి ఒక్కరూ దీన్ని తిప్పి కొట్టి వైఎస్ఆర్సిపి బిఎల్ఎ లందరూ బిఎల్వోలతో సమన్వయం చేసుకుంటూ ప్రతి వార్డులో తిరగాలని ఎక్కడైనా ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ముఖ్యంగా తనకు సంబంధించి తన తల్లి గారితో పాటు తన కుటుంబ సభ్యుల ఓట్లు కూడా గల్లంతయ్యాయని కొరముట్ల శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు వెలగచర్ల శివారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నంద బాల, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మండల నాగేంద్ర, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, వార్డ్ ఇంచార్జిలు రత్తయ్య,ప్రకాష్, మండల శివయ్య, తదితరులు పాల్గొన్నారు

## మదనపల్లె అభివృద్ధిపై సీఎం చంద్రబాబు స్పష్టమైన హామీ ఇవ్వాలి

### - ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి

### - వైకాపా సమాన్వయకర్త ఎస్.నిస్సార్ అహమద్ డిమాండ్

మదనపల్లె (ప్రజా సీమ) : 2024 ఎన్నికల సందర్భంగా మదనపల్లె ప్రజలకు టీడీపీ అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని,అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా వాటి అమలుపై ఎలాంటి పురోగతి కనిపించడం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ ఆరోపించారు.ఎన్నికల సమయంలో ప్రజల ఆశలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆయన పేర్కొన్నారు.20వ తేదీన ముఖ్యమంత్రి మదనపల్లెకు విచ్చేయనున్న సందర్భంగా మదనపల్లెలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్.నిస్సార్ అహమద్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో మదనపల్లె అభివృద్ధికి సంబంధించి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అనేక కీలక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు.వాటిలో ముఖ్యంగా స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు,టమోటా రైతులకు మేలు చేసే విధంగా ఆధునిక కోల్డ్ స్టోరేజీలు,ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన,హంద్రీ–నీవా ద్వారా సాగు మరియు తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం,పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం,మౌలిక వసతుల అభివృద్ధి,మదనపల్లె–రామసముద్రం–నిమ్మనపల్లి రహదారుల విస్తరణ వంటి అంశాలపై ప్రజలకు హామీలు ఇచ్చారని తెలిపారు.అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలుపై ఎలాంటి చర్యలు కనిపించడం లేదని,మదనపల్లె అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టారని ఆయన



విమర్శించారు.మాజీ మునిసిపల్ చైర్మన్ వి.మనూజా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఎన్నికల సమయంలో చెప్పిన మాటలను మరచిపోయి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.యస్.రెడ్డి మాట్లాడుతూ మదనపల్లె ప్రజలు ఆశించిన అభివృద్ధి,ఉపాధి అవకాశాలు,సాగు మరియు తాగునీటి సమస్యల పరిష్కారం,రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మాజీ కౌన్సిలర్ గుండ్లూరు రఫీ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణలో చూపించాలని సూచించారు.లేకపోతే ప్రజలు తగిన సమయంలో తగిన తీర్పునిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ మనుజా రెడ్డి,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఎన్.ఇర్ఫాన్,గుండ్లూరి రఫీ,ఈశ్వర్ నాయక్,శ్రీనివాసులు,రహీం, నాయకులు యూనస్,బయ్యా రెడ్డి,నరసింహులు,అనిల్ కుమార్ రెడ్డి,మధు,వడిగల శ్రీకాంత్,చెన్నకృష్ణ,శారదా రెడ్డి,నాగమణి,అమ్మాజాన్,జిక్రి,మాలేపాడు చలపతి,భాను,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చోటు కేటాయించాలి

### - వాల్మీకి ధర్మసమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు


మదనపల్లె (ప్రజా సీమ) : ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని,అనువైన చోట ఆ యోధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం వాల్మీకి నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో ప్రధాన కాలువైనటువంటి చుట్టుపక్కల నివసిస్తున్న పట్టణ ప్రజలు,వ్యాపారస్తులు పట్టణ ప్రముఖులు మరియు బుగ్గ కాలవలను నివసిస్తున్న ప్రజలు మరియు కమ్మ వీధికి సంబంధించిన ప్రజలు రీడింగ్ రూమ్ స్ట్రీట్ లో నివసిస్తున్న ప్రజలు వ్యాపారస్తులు మరియు కదిరమ్మ చెరువు నుంచి ప్రధానంగా ప్రవశిస్తున్న కాలవ చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలు వ్యాపారస్తులు గతంలో మదనపల్లిలో వరదలు ప్రవాహంలో కొట్టుకుపోయిన ప్రజలు కుటుంబ సభ్యులు,పట్టణ ప్రముఖులు వివిధ కుల సంఘం నాయకులు ప్రధానంగా మదనపల్లి నుంచి నిమ్మనపల్లి ప్రాజెక్టు వరకు ప్రవహిస్తున్న ప్రధానమైన కాలువ చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలు ప్రతి ఒక్కరూ ఇప్పుడు జరుగుతున్న ప్రజా ఉద్యమంలో తమవంతు సహాయ,సహకారాలు అందిస్తూ ఈ పోరాటానికి సహకరించి




ముందుకు రావలని మరీమరీ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.కాలువపై ఇటువంటి విగ్రహాల ఏర్పాటు చేయడం ద్వారా మరోసారి వరదలు సంభవించే ప్రమాదం,అధికారులు ప్రజాప్రతినిధులు దీనిపై పునరాలోచించాలని కోరారు.ఇప్పటికే ఇక్కడ వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేసి వాల్మీకి కూడలిగా ప్రసిద్ధిగాంచిన అన్నారు.ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పట్టణంలో అనువైన చోట ఏర్పాటు చేస్తే అందరికీ మంచిదన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు పొదల నరసింహులు,నాగినేని గోవిందు,విష్ణు చైతన్య తదితరులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పుల్లంపేటలో నూతన సర్కిల్ పోలీస్ కార్యాలయం

### - ప్రారంభించిన తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు









పుల్లంపేట,(ప్రజా సీమ). రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట పోలీస్ స్టేషన్‌లో నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు బుధవారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ, రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట, చిట్వేలు, ఓబులవారిపల్లి, పెనగలూరు మండలాల ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పుల్లంపేటలో సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు ఈ నాలుగు మండలాల ప్రజలు పోలీసు శాఖకు సంబంధించిన వివిధ అవసరాల కోసం రైల్వే కోడూరుకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అన్ని మండలాలకు అనుకూలమైన కేంద్ర ప్రాంతంగా ఉన్న పుల్లంపేటలో నూతన సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించామని చెప్పారు.ఈ కార్యాలయం ద్వారా ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన పోలీసు సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.నూతన సీఐ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యమానికి అదనపు ఎస్పీలు, ఆర్ల శ్రీనివాసులు, రవి మనోహరాచారి, రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసరావు,రైల్వే కోడూరు పట్టణ సీఐ చంద్రశేఖర్, పుల్లంపేట రూరల్ సీఐ శ్రీనివాసులు ఎస్సై ప్రసాద్ రెడ్డి,పుల్లంపేట రూరల్ సర్కిల్ లోని ఎస్సైలు చిన్న రెడ్డెప్ప, ఓబుళవారిపల్లి ఎస్సై సుజన్ కుమార్, చిట్వేల్ ఎస్సై వినోద్ కుమార్, పెనగలూరు ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, నాలుగు పోలీస్ స్టేషన్లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పయ్యరాజుపేటలోపారిశుద్ధ్య కార్యక్రమం గ్రామ పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరం

### : వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్





పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలోని అప్పయ్యరాజుపేట గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్, ప్రస్తుత వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్త, దిబ్బలు, కంపచెట్లు, మురుగును తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు, స్థానిక ప్రజలను సమీకరించి ప్రధాన వీధులు, ఖాళీ స్థలాలు మరియు చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను శుభ్రపరిచారు. గ్రామస్తుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమాన్ని పుల్లంపేట మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జయశ్రీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సయ్యద్ ముస్తాక్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు గ్రామాన్ని కూడా స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రీన్ అంబాసిడర్ పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నారని, ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా వారికి అందజేసి సహకరించాలని సూచించారు. పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని ఆయన తెలిపారు.

# అట్టహాసంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ కుమార్ గృహప్రవేశ మహోత్సవం

## - హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి,ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి

## - అపూర్వ స్వాగతం పలికిన నిస్సార్ అహ్మద్





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె జడ్పీటీసీ సభ్యుడు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.ఉదయకుమార్ నూతన గృహప్రవేశ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.ఉదయకుమార్ ఆత్మీయ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి,పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్,మాజీ శాసనసభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ శాసనమండలి సభ్యులు బి.నరేష్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నూతన గృహంలోకి అడుగుపెట్టిన డి.ఉదయకుమార్ దంపతులకు ముఖ్య అతిథులు శుభాకాంక్షలు తెలియజేసి ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు,ఆనందాలతో కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా విచ్చేసిన అగ్రనాయకత్వానికి మదనపల్లె నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.పార్టీ శ్రేణుల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ మనుజా రెడ్డి,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి,వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రఘునాథరెడ్డి, కార్యదర్శి వి.ఎన్.రెడ్డి,రాష్ట్ర యువజన కార్యదర్శి ఎస్.కె.ఇర్ఫాన్,రామచంద్రా రెడ్డి,కేశవ రెడ్డి,కొండూరు కృష్ణా రెడ్డి,వెంకటరమణ రెడ్డి,తిమ్మయ్య,భాస్కర గౌడ్,రాధాకృష్ణ,ఆవుల మల్లికార్జున,మాజీ కౌన్సిలర్లు ఎన్.ఇర్ఫాన్,గుండ్లూరి రఫీ,ఈశ్వర్ నాయక్,శ్రీనివాసులు,రహీం,సర్పంచులు నాగరాజు రెడ్డి, శ్రీకాంత్,మహేశ్,నాగరాజు,కొత్తవల్లి మహేశ్,కొత్తపల్లి నాగార్జున నాయుడు,బయ్యా రెడ్డి,నరసింహులు,అనిల్ కుమార్ రెడ్డి,మధు,వడిగల శ్రీకాంత్,నూరుల్లా,చెన్నకృష్ణ,శారదా రెడ్డి,నాగమణి,అమ్మాజాన్,జిక్రి,మాలెపాడు చలపతి,భాను,మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డి.ఉదయ కుమార్ పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేస్తూ ప్రజలతో మమేకమై సేవలు అందిస్తున్నారని కొనియాడారు.ఆయన కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మద్యం సేవించి ట్రాక్టర్లు నడపడం

## -అధిక లోడ్లుతో వాహనాలలో నడపడం చట్ట రీత్యా నేరం.

## - ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించండి.

## -అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి. చంద్రశేఖర్




రైల్వే కోడూరు ( ప్రజా సీమ ): తిరుపతి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో రైల్వే కోడూరు పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ సిబ్బంది తో కలిసి బుధవారం పట్టణ పరిధిలోని మామిడి కాయల మండి దగ్గర ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా ట్రాక్టర్లలో అధిక లోడ్లు తీసుకెళ్లరాదని, వాహనాలకు ప్రతిబింబించే స్టిక్కర్లు (రిఫ్లెక్టివ్ స్టికర్లు ) తప్పనిసరిగా అమర్చుకోవాలని, రాత్రి సమయంలో లైట్లు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని తెలియజేశారు. వ్యవసాయ పనులు మరియు ఇతర అవసరాల కోసం ట్రాక్టర్లను ఉపయోగించే సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించడం ద్వారా ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని వివరించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాక్టర్ డ్రైవర్లు జాగ్రత్తగా వ్యవహరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ఈ సందర్భంగా పోలీసులు విజ్ఞప్తి చేశారు. కోడూరు పట్టణ సిఐ చంద్రశేఖర్ మరియు వారి సిబ్బంది ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు కూడా అతికించారు.

# కడప జిల్లాలో పలువురు సబ్ ఇన్స్పెక్టర్లు బదిలీ

కడప, జూన్ 17(ప్రజా సీమ ):వైఎస్సార్ కడప జిల్లా పోలీసు శాఖలో పరిపాలనా కారణాలతో ఏడుగురు సబ్‌ఇన్‌స్పెక్టర్లకు బదిలీలు, కొత్త పోస్టింగ్‌లు కల్పిస్తూ జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయం నుంచి అందిన ఆదేశాల మేరకు ఈ బదిలీలు అమల్లోకి వచ్చాయి. డీసీఆర్‌బీ కడపలో పనిచేస్తున్న ఎం.సత్యనారాయణను జమ్మలమడుగు అర్బన్ పోలీస్ స్టేషన్‌కు, జమ్మలమడుగు అర్బన్‌లో పనిచేస్తున్న డబ్ల్యూఎస్‌ఐ పి.హైమావతిని తాళమంచిపట్నం పోలీస్ స్టేషన్‌కు, తాళమంచిపట్నం ఎస్సై సి.లక్ష్మీనారాయణను కడప వన్‌టౌన్ అర్బన్ పోలీస్ స్టేషన్‌కు, కడప వన్‌టౌన్ ఎస్సై జి.అమరనాథ్ రెడ్డిని డీసీఆర్‌బీ కడపకు, కడప తాలూకా అర్బన్ ఎస్సై టి.హరిప్రసాద్‌ను చిన్నచౌక్ అర్బన్ పోలీస్ స్టేషన్‌కు, సైబర్ సెల్‌లో పనిచేస్తున్న వి.నారాయణను కడప తాలూకా అర్బన్ పోలీస్ స్టేషన్‌కు, ఆర్‌పీఎస్‌ఐ ఎస్‌కే అహమ్మద్‌ను వీఆర్ కడప నుంచి ప్రొద్దుటూరు పీసీఆర్ విభాగానికి బదిలీ చేశారు. బదిలీ అయిన అధికారులు వెంటనే కొత్త విధి స్థానాల్లో చేరాలని, సంబంధిత ఇన్‌స్పెక్టర్లు వారిని తక్షణమే రిలీవ్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

## - టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్ వెల్లడి






కురబలకోట (ప్రజా సీమ) : అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,దాదంవారిపల్లి గ్రామం రైతు భరోసా కేంద్రం నందు బుధవారం సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ అన్నదాతల శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు.

రైతు సేవా కేంద్రాల ద్వారా సకాలంలో విత్తనాలు,ఎరువులు సబ్సిడీ ధరలకు అందజేస్తోందన్నారు.ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ని దృష్టిలో ఉంచుకొని రైతు సేవా కేంద్రాలలో 30 కేజీల వేరుశనగ విత్తనకాయలను సబ్సిడీ పోను రూ.1820లకు అందజేస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది స్వాతి,మాజీ సర్పంచ్ అమరావతి,వెంకటరమణారెడ్డి,మండల కన్వీనర్ వైజి సురేంద్ర,మాజీ ఎంపీటీసీ వెంకటరమణారెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ వైజి రమణ,మండల రైతు అధ్యక్షులు రాజారెడ్డి,కో-క్లస్టర్ శివశంకర్,ముదివేడు గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్,బయ్యా రెడ్డి,విశ్వనాథ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# వీసాలతో అమాయకులను బురిడి కొట్టిస్తున్న మహిళ






రాజంపేట (ప్రజా సీమ): విదేశీ ఉద్యోగాల కోసం ప్రయత్నించే నిరుద్యోగలను లక్ష్యంగా చేసుకొని ఉద్యోగాలు మరియు వీసాలు ఇప్పిస్తానని నమ్మించి ప్రజల వద్ద నుంచి భారీ మొత్తంలో డబ్బులు కాజేస్తున్న కిలాడీ మహిళ . వివరాల్లోకి వెళితే కువైట్ లోని హజేర్ కంపెనీ తో మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ పేరుతో సంధ్య అనే కిలాడీ మహిళ పలువురిని మోసం చేస్తుంది.విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని వీసాలు ఇప్పిస్తానని బాధితులు నుంచి భారీ మొత్తంలో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయించుకొని ఆ తర్వాత స్పందించకుండా మోసగిస్తున్నారని బాధితులు వాపోతున్నారు.ఈ మహిళ చేస్తున్న మోసాలకు అతని బావ అయిన బసిరెడ్డి కూడా సహకరించి బాధితుల నుంచి భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని రాజంపేట కు చెందిన బాధితులు మీడియా ముందు వాపోతున్నారు.వసూలు చేసిన తర్వాత స్పందించకుండా బాధితులను మోసం చేస్తున్నఈ కిలాడి మహిళపై గతంలో కూడా చాలా ఫిర్యాదులు ఉన్నట్లు బాధితులు తెలిపారు. ఇటువంటి మోసాలకు పాల్పడుతున్న మహిళ నుంచి తమ డబ్బులు తిరిగి ఇప్పించి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# రాష్ట్రంలో రెండేళ్ల నమ్మకం --

# అభివృద్ధి, సంక్షేమ విజయోత్సవ సభ




రైల్వే కోడూరు( ప్రజాసీమ ): రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న"రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమ విజయోత్సవ సభ"లిలికు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు మరియు డిజిటల్ మీడియా ప్రతినిధులందరికీ హృదయపూర్వక ఆహ్వానం పలికారు. వేదిక: రాజ్ కన్వెన్షన్ హాల్ తేదీ: 18-06-2026 (గురువారం) సమయం: ఉదయం 10:00 గంటలకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మరియు మీడియా మిత్రులు అధిక సంఖ్యలో హాజరై ఈ విజయోత్సవ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# కలెక్టర్ చే సమాచార శాఖ డిడి కి ఘన సన్మానం



(ప్రజా సీమ)మచిలీపట్నం జూన్ 17: జిల్లాలో ప్రభుత్వ పథకాలను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరువ చేయడంలో సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్ ఎంతగానో కృషి చేశారని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ యమ్. వెంకటేశ్వర ప్రసాద్ కు జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి లభించిన నేపథ్యంలో బుధవారం నగరంలోని గాంధీనగర్ వాకర్స్ అసోసియేషన్ హాలులో ఏపీ యోగాసభ ఆధ్వర్యంలో నిత్య యోగ సాధన అనంతరం వెంకటేశ్వర ప్రసాద్ ను కలెక్టర్ డికె బాలాజీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటేశ్వర ప్రసాద్ సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణ తో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని కొనియాడారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలందరికీ తెలియజేసేందుకు ఎంతో కృషి చేశారన్నారు. అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో తనకు వెన్నుదన్నుగా నిలిచి విశిష్ట సేవలు అందించారన్నారు. ఎపి యోగ సభ తరపున చేస్తున్న యోగా కార్యక్రమాలలో వెంకటేశ్వర ప్రసాద్ స్వయంగా పాల్గొంటూ ఎప్పటికప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రాచుర్యం కల్పించారని , తద్వారా ప్రజలకు యోగా పట్ల మంచి అవగాహన కల్పించేందుకు అవిరళ కృషి చేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో దాదాపు 2 సంవత్సరాలుగా యోగా సాధన చేస్తున్నానని, తనకు ఆరోగ్యంతో పాటు ఒత్తిడి లేకుండా మానసిక ప్రశాంతత లభించడంతో ఉద్యోగ విధులు సజావుగా నిర్వహించగలుగుతున్నానని, అందులకు జిల్లా కలెక్టర్కు, ఉచితంగా యోగ నేర్పిస్తున్న గురువులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్పీ ని కలిసిన రాష్ట్ర మాల మహానాడు, జాతీయ అధ్యక్షుడు, రామోజీ ఇమ్మాన్యుయేల్



ప్రొద్దుటూరు జూన్ 17 (ప్రజా సీమ) : ప్రొద్దుటూరు పరిధిలో కొనసాగుతున్న తీవ్రమైన కుల వివక్ష, తప్పుడు ఫిర్యాదులతో దళితులపై జరుగుతున్న వేధింపులు, మరియు స్థానిక పోలీసుల పక్షపాత వైఖరి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్ 4 కింద చర్యలు తీసుకోవాల్సిందిగా అభ్యర్థిస్తూ ఎస్పీ విభూ కృష్ణ ను రాష్ట్ర మాల మహానాడు, జాతీయ అధ్యక్షుడు, రామోజీ ఇమ్మాన్యుయేల్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంతాలలో దళిత వర్గాలకు చెందిన వారిని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న వ్యవస్థాగత పక్షపాతం, వేధింపులు మరియు చట్టపరమైన నిబంధనల దుర్వినియోగాన్ని మీ అత్యవసర గమనానికి తీసుకురావడానికి ఈ లేఖ వ్రాస్తున్నానని తెలిపారు. ప్రొద్దుటూరులో కుల వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని దళితులను ఒక రకంగా తక్కువ చేసి చూస్తూ, అగ్రవర్ణాల వ్యక్తులతో పూర్తి భిన్నంగా, అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసు శాఖ నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో ఘోరంగా విఫలమయిందన్నారు . బాధ్యతాయుతమైన పౌరుడిగా నేను ఈ అధికారిక ఫిర్యాదును మీ వద్దకు తీసుకువస్తున్నానని వివరించారు.ప్రశ్నించే హక్కును అణచివేయడం: ఈ తప్పుడు కేసులపై ప్రశ్నించడానికి లేదా తమ వైపు ఉన్న నిజాలను చెప్పుకోవడానికి దళిత వర్గాల ప్రజలు స్థానిక పోలీసు అధికారులను ఆశ్రయించినప్పుడు, వారి మొరను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు.న్యాయమైన ఫిర్యాదులను నేరంగా చిత్రీకరించడం: వ్యవస్థలోని లోపాలను, అవినీతిని లేదా అన్యాయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు మరియు బాధ్యత. అయితే, దళిత సమాజానికి చెందిన వ్యక్తులు అక్రమార్కులపై చట్టబద్ధంగా ఫిర్యాదు చేసినప్పుడు, పోలీసు శాఖ ఎలాంటి విచారణ లేకుండా ఆ ఫిర్యాదులను "బ్లాక్ మెయిలింగ్" మరియు "వసూళ్లు" గా చిత్రీకరిస్తూ రివర్స్ కేసులు నమోదు చేస్తోందని వాపోయారు.ఫిర్యాదుదారుల వివరాల గోప్యత భంగం: దళిత పౌరులు స్థానిక అక్రమార్కులపై ధైర్యం చేసి ఫిర్యాదు చేసినప్పుడు, సదరు అధికారులు ఫిర్యాదుదారుల వివరాలను లేదా వారి గుర్తింపును నేరుగా నిందితులకు, అక్రమార్కులకు వెల్లడిస్తున్నారనే విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఈ విధంగా గోప్యతను ఉల్లంఘించడం వల్ల బలహీన వర్గాలకు చెందిన ఫిర్యాదుదారులు స్థానిక రాజకీయ శక్తుల నుండి తీవ్రమైన ప్రతీకార దాడులకు, శారీరక బెదిరింపులకు మరియు మరిన్ని వేధింపులకు గురవుతున్నారని, అధికారుల ఎదుట ఒక ఫిర్యాదు నమోదైనప్పుడు, వారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదు దారుడి గుర్తింపును లేదా వివరాలను నిందితులకు, అక్రమార్కులకు వెల్లడించకూడదు మరియు పూర్తి గోప్యతను పాటించాలని సూచించారు.అక్రమ రిమాండ్లు:ఎలాంటి నిజనిర్ధారణ లేకుండా, రాజకీయ ఒత్తిళ్లతో దాఖలవుతున్న ఇటువంటి తప్పుడు కౌంటర్ ఫిర్యాదుల ఆధారంగా స్థానిక అధికారులు అమాయక దళితులను రిమాండ్‌కు మరియు జైలుకు పంపుతున్నారు. దీనివల్ల వారు తీవ్ర మానసిక క్షోభకు, సామాజిక అవమానానికి గురవుతున్నారు మరియు వారి ప్రాథమిక హక్కులు తీవ్రంగా ఉల్లంఘించబడుతున్నాయని తెలిపారు.ఎస్సీ ఎస్టీ (అట్రాసిటీ నిరోధక) చట్టంలోని సెక్షన్ 4 అమలు పరచడం:ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందని ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమ విధులను నిర్లక్ష్యం చేస్తే విధించబడే శిక్షల గురించి స్పష్టం చేసే ఎస్సీ ఎస్టీ (అట్రాసిటీ నిరోధక) చట్టం లోని "సెక్షన్ 4" ను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నానని తెలిపారు.ఈ చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం, ఎస్సీ/ఎస్టీ పౌరులు ఇచ్చే ఫిర్యాదులను స్వీకరించడం, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం మరియు ఆ ఫిర్యాదులపై పక్షపాతం లేకుండా విచారణ జరపడం ప్రభుత్వ అధికారుల చట్టబద్ధమైన విధి. స్థానిక పోలీస్ స్టేషన్ల అధికారులు దళితుల పిటిషన్లను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టడం, అక్రమార్కులపై నిజమైన ఫిర్యాదులు వచ్చినప్పుడు కేసులు నమోదు చేయడానికి నిరాకరించడం, లేదా కుల వివక్షతో వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల వివరాలను నిందితులకు లీక్ చేసి వారి ప్రాణాలకు ముప్పు తలపెట్టడం ఈ చట్టం ప్రకారం తీవ్రమైన నేరమని తెలిపారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడిగా పులి నరేంద్ర కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం

## - హాజరైన మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్

## - భారీగా తరలివచ్చిన బిజెపి నాయకులు,కార్యకర్తలు






మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులుగా పులిరెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డి బుధవారం రాష్ట్రస్థాయి ప్రముఖ నాయకుల సమక్షంలో ఎంతో వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు.మదనపల్లి పట్టణంలోని శ్రీకృష్ణ కల్యాణ మండపం నందు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్,అన్నమయ్య జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు సాయి లోకేష్,బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్. సేతు,విష్ణువర్ధన్ రెడ్డి,సన్నారెడ్డి దయాకర్ రెడ్డి,నాగోతు రమేష్ నాయుడు, పోతుగుంట రమేష్ నాయుడు,వరదారెడ్డి నారద రెడ్డి,బండి ఆనంద్,బర్నేపల్లి రవికుమార్, పూల నాగరాజు,జబ్బల శ్రీనివాసులు,గుత్తా హరికృష్ణ,చిట్టి బాబు,శ్రీకాంత్,మహిళా నేతలు బాలజ్యోతి, అంజలి,జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి,టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్,ఇతర ముఖ్య నాయకుల సమక్షంలో నరేంద్ర కుమార్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా హాజరైన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి ఎదుగుతోందని చెప్పారు.ఇప్పటికే సుమారు 10 కోట్ల మంది బిజెపి సభ్యత్వాన్ని తీసుకున్నారని,ఇది కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ సభ్యత్వాన్ని తీసుకున్నట్లు తెలిపారు.12 సంవత్సరాలుగా ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారని కొనియాడారు.అనేక దేశాల్లో యుద్ధాల వల్ల ప్రాణభయం నెలకొందని,ఒక భారత దేశంలో మాత్రమే ప్రశాంతత ఉందని ప్రశంసించారు.ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉందంటే ఒక బీజేపీలోనే సాధ్యమని పేర్కొన్నారు.చిన్నస్థాయి కార్యకర్త జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే, ఎంపీ,మంత్రి, కేంద్ర మంత్రులు,ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి అవుతారంటే అది ఒక బిజెపిలోనే మాత్రమే సాధ్యమని గుర్తు చేశారు.భారతదేశ వ్యాప్తంగా బిజెపి రోజురోజుకు పుంజుకుంటుందని, దానికి నిదర్శంగా ప్రస్తుతం బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు,ఎన్డీఏ పాలనలో21రాష్ట్రాలుఅధికారంలో ఉన్నట్లు చెప్పారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## -ఇంటింటి సర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి





(ప్రజా సీమ)అవనిగడ్డ, జూన్ 17 : భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం, జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)--2026 ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బుధవారం ఆయన అవనిగడ్డ మండలంలోని వైశ్య కాలనీ, అశ్వరావుపాలెం గ్రామాలను సందర్శించి బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓలు) పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఏ విధంగా నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తొలుత వైశ్య కాలనీలోని వి. రామ్మోహనరావు నివాసాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ బీఎల్ఓ ద్వారా సర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. తన పరిధిలోని ఓటర్లందరికీ ఎన్నికల గణన ఫారాలను పంపిణీ చేసినట్లు బీఎల్ఓ వివరించారు. గ్రామంలో అందుబాటులో లేని ఓటర్లకు వారి కుటుంబ సభ్యులు లేదా స్థానికుల ద్వారా సమాచారం అందించి ఫారాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం అశ్వరావుపాలెం గ్రామంలోని కొండవీటి కృష్ణకుమారి నివాసాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, బీఎల్ఓ ఐనంపూడి శుభవాణి ద్వారా పురోగతిని తెలుసుకున్నారు. గ్రామంలో నమోదైన 829 మంది ఓటర్లలో 828 మందికి గణన ఫారాలు పంపిణీ చేశామని, ఒకరు మరణించడంతో ఫారం పంపిణీ చేయలేదని ఆమె వివరించారు. ఓటర్ల నుంచి తిరిగి స్వీకరించిన గణన ఫారాలను డిజిటలైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను ఏదైనా ఒకటి చేసి చూపించాలని సిబ్బందిని అడుగగారు. వారు కొండవీటి కృష్ణకుమారికి చెందిన గణన ఫారాన్ని చేసి చూపించగా, ప్రక్రియపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

**బీఎల్ఓ శుభవాణికి కలెక్టర్ ప్రత్యేక ప్రశంసలు**

అశ్వరావుపాలెం గ్రామంలో సర్--2026 కార్యక్రమాన్ని సమర్థవంతంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్న బీఎల్ఓ ఐనంపూడి శుభవాణిని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ప్రత్యేకంగా అభినందించారు. ఆమె సేవలను గుర్తిస్తూ కలంకారి ఉత్పత్తులను బహుమతిగా అందజేశారు.

ఇతర బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది కూడా ఆమెను ఆదర్శంగా తీసుకుని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన అంశమని, ఏ ఒక్క అర్హత గల ఓటరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిబాబు, మండల తహసిల్దార్ బి అంకాలు, బిఎల్ఓ లు, ఇతర ఎన్నికల సిబ్బందిలు ఉన్నారు.

# ఈనెల19న జిల్లా కేంద్రం లో నిర్వహించే రెండేళ్ల పాలన

## - నమ్మకంకార్యక్రమాన్నివిజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్

బాపట్ల, (ప్రజా సీమ) జూన్ 17 : ఈనెల 19 న జిల్లా కేంద్రం లో నిర్వహించే రెండేళ్ల పాలన - నమ్మకం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి 2 ఏళ్ళు పాలన - నమ్మకం కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19 న జిల్లా కేంద్రం లో నిర్వహించే రెండేళ్ల పాలన - నమ్మకం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మరియు ఎమ్మెల్సీలు, జిల్లాలోని శాసనసభ్యులు ఎంపీ పాల్గొనడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గడచిన రెండేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు పరస్తోందని, ఈ విజయాల స్ఫూర్తితో మరింత ముందుకు సాగేందుకు, రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం పేరిట వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ వేడుకలను బాపట్ల జిల్లా వేడుకలలో రెండేళ్లలో ప్రభుత్వం అమలు పరిచిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పునరావలోకనం చేసి, అవి లబ్దిదారుల జీవితాలను అనందమయం చేసిన తీరును వారితో ముచ్చటించడం జరుగుతుందన్నారు. వేడుకల వేదిక వద్ద వివిధ శాఖల చే 10 స్టాళ్లను ఏర్పాటు చేసి తమ తమ శాఖల ద్వారా అమలౌతున్న పథకాల సమాచారంతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన అన్నదాత సుఖీ భవ, తల్లికి వందనం, పెంచిన పింఛన్ల పంపిణీ, ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకారుల సేవలో, స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి తదితర సంక్షేమ కార్యక్రమాల లబ్దిదాలతో ఇంటర్ యాక్షన్, అభినందన, అతిధుల ప్రసంగం ఉంటుందన్నారు. ఓవరాల్ ఇంచార్జి జాయింట్ కలెక్టర్ పర్యవేక్షిస్తారని, ఆర్డిఓ ఏర్పాట్లను సమన్వయం, అతిధుల ఆహ్వానం, ప్రొటోకాల్ అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మినిట్,మినిట్ ప్రోగ్రాం,మున్సిపాలిటీ, మరియు జిల్లాకు సంబంధించి నోట్ తయ్యారు చేయాలని సి పి ఓ ను ఆదేశించారు.లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ వంటి అంశాలకు సంబంధించి స్థానిక డిఎస్పి పర్యవేక్షించాలన్నారు. డిఆర్డిఏ మెప్మా పీడీలు 5 వేల మంది లబ్ధిదారులను మొబిలైజేషన్ చేయాలన్నారు. బ్యాక్ డ్రాప్ పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఎల్ ఈ డీ ఏర్పాటు చేయాలని ఐ ఉ పి ఆర్, ఏ డి ని ఆదేశించారు. కార్యక్రమానికి విద్యుత్ అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ ఈ ని ఆదేశించారు. ఏ శాఖలకు సంబంధించి విధులను వారు సక్రమంగా నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ పారిపాలన అధికారి మల్లిఖార్జున రావు, కోఆర్డినేటర్ సెక్షన్ పర్యవేక్షకులు షఫి తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందేలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

## 8 మంది పట్టివేత



కందుకూరు,(ప్రజా సీమ)జూన్ 17: కందుకూరు మండలం పలుకూరు పలుకూరు గ్రామంలో కోడిపందాల పై దాడి నగదు, మూడు కోళ్లు, 5 సెల్ ఫోన్లు, 3 మోటార్ సైకిల్ స్వాధీనం. ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ మరియు పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్సై చెంచయ్య , ఏఎస్సై షేక్ మహబూబ్ బాషా మరియు సిబ్బంది కలసి కందుకూరు రూరల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పలుకూరు గ్రామ పొలాల్లో మధ్య అక్రమంగా నిర్వహించిన కోడి పందేలపై దాడులు నిర్వహించి, 8 మందిని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి మూడు కోళ్ళు మూడు సెల్ ఫోన్లు 3 మోటర్ సైకిల్ లను, నగదు రూ. 10,050/-ను స్వాధీనం చేసుకున్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని సూచించారు. పట్టుబడిన వ్యక్తులను కందుకూరు రూలర్ పోలీస్ స్టేషన్కు అప్పగించారు

# సమాజ సేవకుడికి అరుదైన గౌరవం




(ప్రజా సీమ)జూలై 17(గుడివాడ): మచిలీపట్నం కలెక్టర్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదగా గుడివాడ పట్టణ సమాజ సేవకుడు ఆర్.కె కి అరుదైన గౌరవం లభించడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ ఆర్.కె మాట్లాడుతూ సమాజమే దేవాలయం గా భావిస్తూ సమాజ హితమే నాభి మతంగా మార్చుకొని గుడివాడ పట్టణంలో అనేక సేవా కార్యక్రమలు చేస్తున్న నన్ను గౌరవించి ఆహ్వానించి,మన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నన్ను అభిమానించడం చాలా ఆనందంగా ఉందని,ఇంత అవకాశం కల్పించిన కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ వారికి నా హృదయపూర్వక ధన్యవాదములు అని తెలియజేశారు. చదువులో, ధనంలో తక్కువ అయినా కానీ సమాజానికి ఏదో విధంగా పనిచేయాలని ఆలోచనతో ఈ గుడివాడ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్ననీ, దయచేసి గుడివాడ పట్టణ ప్రజలు నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, ఆర్కే వారియర్స్.. పాల్గొన్నారు.

# ప్రజల సంతోషం కోసమే కూటమి ప్రభుత్వ కృషి -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము




(ప్రజా సీమ)గుడివాడ,జూన్ 17:సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంతోషం కోసమే పనిచేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఉద్ఘాటించారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో బుధవారం ఉదయం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో కూటమి నాయకుల సమక్షంలో నియోజకవర్గ పరిధిలోని 31 బాధిత కుటుంబాలకు రూ. 30 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.చెక్కులు అందుకున్న బాధిత కుటుంబాలు కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించి ప్రజలందరూ సీఎం చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో చికిత్స చేయించుకుంటూ కష్టకాలంలో ఉన్న పేద, మధ్యతరగతి వర్గాలకు గతంలో సహాయం అందడం కష్టంగా ఉండేదని తెలిపారు. కానీ సీఎం చంద్రబాబు అండతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందిస్తున్నామని పేర్కొన్నారు.నేడు రూ. 30 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇవ్వగా, కూటమి రెండేళ్లలో గుడివాడ నియోజకవర్గంలోనే రూ. 6 కోట్ల 36 లక్షల చెక్కులు అందించామన్నారు. ప్రతిపక్ష వైసిపి అధికారంలో ఉన్న 5 ఏళ్లలో ఎంత ఇచ్చారో వాస్తవ రికార్డులను వెలికి తీస్తే నిజాలు తెలుస్తాయని అన్నారు. వైసిపి వాళ్లు చాలా సులువుగా అబద్ధాలు చెబుతున్నారనీ విమర్శించారు.మేము ఎంత ఇచ్చామో ప్రజల ముందు చెబుతున్నామని ,మీ హయాంలో ఎంత ఇచ్చారో ఆధారాలతో ప్రజల ముందు ఉంచాలని సవాల్ చేశారు. ప్రజలకు అవసరమైన విషయాల్లో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడే ప్రసక్తి లేదనీ ఉద్ఘాటించారు.నేడు ప్రభుత్వ సహాయం పొందుతున్న వారి ఆనందం చూస్తుంటే సంతృప్తిగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. చిన్న కుటుంబాలకు ఈ చెక్కులు పెద్ద చేయూతనిస్తాయని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి,గుడివాడ,రూరల్, నందివాడ ,గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకట్రావు, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, మిక్కిలినేని రమేష్,దారపురెడ్డి మణిశ్వరావు, రెడ్డి షణ్ముఖ, అంగుళూరు శ్యామలరావు, అంజిరెడ్డి, ఉబ్బల వెంకటేశ్వరరావు, నవాబు , మాదాసు ప్రసాద్, జనసేన ఉపాధ్యక్షుడు వేమూరి త్రినాథ్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నమ్మకం" కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్




బాపట్ల,(ప్రజా సీమ) జూన్ 17 : ఈ నెల 19వ తేదీ శుక్రవారం జిల్లా కేంద్రంలోని తూర్పు సత్రం వద్ద నిర్వహించ నున్న కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన -- "నమ్మకం'' కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్., అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమ ఏర్పాట్ల పై తూర్పు సత్రం వద్ద వివిధ శాఖల అధికారులతో బుధవారం సమీక్ష సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి,ఎమ్మెల్సీ లు,యం పి,శాసన సభ్యులు పాల్గొంటారని తెలిపారు. "ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి ఫలితాలను తెలియజేసే ముఖ్యమైన కార్యక్రమం ఇది. ప్రజల్లో ప్రభుత్వంపై మరింత విశ్వాసాన్ని పెంపొందించేలా కార్యక్రమ నిర్వహణ ఉండాలి" అని అన్నారు. "కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేయాలి. వేదిక నిర్మాణం, బ్యారికేడింగ్, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, పార్కింగ్ తదితర అంశాల్లో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు" అని స్పష్టం చేశారు. ప్రాంగణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, మున్సిపల్ అధికారులు ప్రత్యేక పారిశుధ్య బృందాలను ఏర్పాటు చేసి కార్యక్రమానికి ముందు, తర్వాత శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. "విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలి. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని పోలీసు శాఖ అధికారులు భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డి యం ఒ హెచ్ ఓ ను ఆదేశించారు. "ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు.

# గుడివాడలో విద్యార్థులకు ఉచిత నోట్స్ బుక్స్ పంపిణీ




(ప్రజా సీమ)జూన్ 17 (గుడివాడ): పట్టణంలోని పిన్నమనేని నగర్ మరియు బాలకృష్ణ నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు మహాత్మా ఫూలే వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నోట్స్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ కార్యదర్శి కుంభం నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించగా, వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా--204 గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ చేశారు. దాత మట్టుపల్లి బలరాం కుమార్తె దినకరి సహకారంతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, మహాత్మా ఫూలే వాకర్స్ క్లబ్ ఈ సంవత్సరంలో వాకర్స్ ఇంటర్నేషనల్ చార్టర్ నం.1700తో ప్రారంభమై అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. వేసవి కాలంలో ఉచిత మజ్జిగ పంపిణీ, వడదెబ్బ నివారణ మందుల పంపిణీ, వైద్య శిబిరాల నిర్వహణతో పాటు ప్రస్తుతం విద్యార్థులకు నోట్స్ బుక్స్, బ్యాగుల పంపిణీ చేయడం సమాజ సేవకు నిదర్శనమని కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన క్లబ్ కార్యదర్శి కుంభం నాగమణి, అధ్యక్షురాలు దారం నాగరాణి, కోశాధికారి బోనం గోపికలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరమాచనేని శైలజ, దినకరి, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, క్లబ్ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత ప్రోత్సాహకరంగా ఉంటాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# గుడివాడలో డ్రైనేజీలో పడిన ఆవు దూడకు ప్రాణాపాయం తప్పింది

(ప్రజా సీమ)జూన్ 17(గుడివాడ): పట్టణంలోని శాంతినగర్ మాంటిసోరి స్కూల్ సమీపంలో ఓ ఆవు దూడ ప్రమాదవశాత్తు డ్రైనేజీ కాలువలో పడిపోయింది. కాలువలో చిక్కుకుపోయిన దూడ పైకి ఎక్కలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉండగా, అక్కడ నివసించే గృహిణి జై పద్మావతి ఈ విషయాన్ని గుర్తించి వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, చాకచక్యంగా సహాయక చర్యలు చేపట్టారు. ఎంతో శ్రమించి డ్రైనేజీలో చిక్కుకున్న ఆవు దూడను సురక్షితంగా బయటకు తీసి ప్రాణాలతో రక్షించారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బంది తక్షణ స్పందనను అభినందించగా, జై పద్మావతి చూపిన మానవతా దృక్పథాన్ని ప్రశంసించారు. అగ్నిమాపక సిబ్బంది సమయోచిత చర్యల వల్ల ఆవు దూడకు ప్రాణాపాయం తప్పింది.

# చేనేత కార్మికుల ఆవేదన: న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడికి పిలుపు



పెడన,(ప్రజా సీమ)జూన్ 17: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో, బుధవారం పెడన సర్వోదయ సొసైటీలో కృష్ణా జిల్లా స్థాయి 'రౌండ్ టేబుల్ సమావేశం' అత్యంత కీలక చర్చలతో ముగిసింది. దశాబ్దాలుగా చేనేత రంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు, కార్మికుల దుర్భర స్థితిగతులకు కారణమైన చేనేత వ్యతిరేక ప్రభుత్వ విధానాలను ఈ సమావేశంలో నాయకులు ఎండగట్టారు.

**సమావేశంలో నాయకుల విశ్లేషణ:** ఈ సందర్భంగా పలువురు చేనేత సంఘం నాయకులు మాట్లాడుతూ, "చేనేత రంగం నేడు మనుగడ కోసం పోరాడుతోంది. ప్రభుత్వం చేనేత రంగాన్ని ఆదుకుంటున్నట్లు ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కార్మికులకు మాత్రం ఏమాత్రం ప్రయోజనం చేకూరడం లేదు. పెరుగుతున్న ముడిసరుకు ధరలు, గిట్టుబాటు కాని మజూరీలు, మార్కెటింగ్ సదుపాయాలు లేకపోవడం వల్ల నేతన్నలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కార్మికుడికీ అందాలనీ, మగ్గంపై పని చేసే వారికి ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

**కలెక్టరేట్ ముట్టడికి కార్యాచరణ:** ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు తమ పోరాటాన్ని ఉధృతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. దీనిలో భాగంగా ఈ నెల 22వ తేదీ, సోమవారం నాడు భారీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు.

**నిరసన ప్రదర్శన:** సోమవారం ఉదయం మచిలీపట్నంలోని లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద నుండి చేనేత కార్మిక సంఘాలన్నింటిని ఏకం చేస్తూ, జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. చేనేత కార్మికులకు, చేనేత సహకార సంఘాలకు జరుగుతున్న అన్యాయంకు వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నారు.

**మెమొరాండం సమర్పణ:** కలెక్టరేట్‌లో సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ డిమాండ్లతో కూడిన సమగ్ర మెమొరాండాన్ని అందజేయనున్నట్లు నాయకులు ప్రకటించారు.

**ప్రధాన డిమాండ్లు:** చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వ బకాయిలను తక్షణం చెల్లించాలి. చేనేత కార్మికులు ప్రతి ఒక్కరికీ నేతన్న నేస్తం 25 వేల రూపాయలు వెంటనే అందించాలి. చేనేత వస్త్రాలపై +టూ రీయింబర్స్మెంట్ అమలుచేయాలి. చేనేత ఉత్పత్తులకు ప్రభుత్వం నేరుగా మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. మగ్గాల ఆధునీకరణకు మరియు కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. చేనేత కార్మికులపై ఉన్న పాత బకాయిలను రద్దు చేసి, కొత్తగా వడ్డీ లేని రుణాలు అందించాలి. "ప్రభుత్వం స్పందించి మా సమస్యలను పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదు" అని నాయకులు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి కో కన్వీనర్ భండారు ఆనంద ప్రసాద్, పిల్లలమర్రి బాలకృష్ణ, రామనాథం పూర్ణచంద్ర రావు, ఎఐడబ్ల్యు ఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షులు- పిచ్చుక ఫణికుమార్, ప్రధానకార్యదర్శి - ఆకురాతి జనార్ధన్, కోశాధికారి - బాలాజీ, కాలేవు సూరిబాబు, గోరు రాజు, పంచల నరసింహారావు, వాసా గంగాధర రావు కృష్ణా జిల్లాకు చెందిన వివిధ చేనేత సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## ఈ ఆహారపదార్థాలను ఎక్కువ మంట మీద వండితే క్యాన్సర్ రావడం పక్కా

చాలా మందికి ఎక్కువగా ఫ్రై అయిన ఆహారపు పదార్థాలను తినాలని ఉంటుంది. అందుకోసం ఎక్కువ మంట మీద ఆహారపదార్థాలను వండుతుంటాము. కానీ కొన్ని ఆహారపదార్థాలను ఎక్కువ మంట మీద వండకూడదు. అలా ఎక్కువ మంట మీద వండితే క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఆ ఆహారపదార్థాలను చాలా తక్కువ వేడి మీద వండాలి. ఈ స్టోరీలో ఎక్కువగా మంట మీద వండకూడని ఆహారపదార్థాలు ఏంటి? ఆ వస్తువులు ఏవి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

బంగాళదుంపలు దుంపలలో బంగాళదుంప చాలా మందికి ఇష్టమైన కూరగాయ. ఎదో ఒక మార్గంలో ప్రతి రోజూ బంగాళాదుంపలను తీసుకుంటూ ఉంటారు. అటువంటి బంగాళదుంపలను ఎక్కువసేపు వేడి చేసినట్లయితే.. అవి క్యాన్సర్‌కు కారణమయ్యే యాక్రిలమైడ్ అనే హానికరమైన రసాయనాన్ని ఉత్పత్తి చేస్తాయి. అలాంటప్పుడు వాటిని తింటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి బంగాళదుంపలను ఎప్పుడూ తక్కువ మంట మీద ఉడికించాలి.

గొడ్డు మాంసం గొడ్డు మాంసం చాలా మంది తినడానికి ఇష్టపడరు. కానీ దీనిని తినాలనుకునే వారు చాలా ఎక్కువ మంట మీద ఎక్కువ సమయం వేడి చేస్తుంటారు. అయితే గొడ్డు మాంసాన్ని ఎక్కువ మంట మీద వండినప్పుడు అవి క్యాన్సర్‌కు కారణమయ్యే రసాయనాలను విడుదల చేస్తుంది. అలా ఉడికించిన మాంసాన్ని తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది.

బ్రెడ్ ప్రస్తుతం ఉన్న కాలంలో చాలా మందికి బ్రెడ్ ఒక బ్రేక్‌ఫాస్ట్. బ్రెడ్ ఎలాంటిదైనా సరే, దాన్ని అతిగా టోస్ట్ చేసినప్పుడు, అది క్యాన్సర్‌కు కారణమయ్యే యాక్రిలమైడ్ అనే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి బ్రెడ్‌ను టోస్ట్ చేసేటప్పుడు తక్కువ మంట మీద ఉంచి లైట్ గా టోస్ట్ చేయండి.

చికెన్

చికెన్ చాలా మందికి ఇష్టమైన వంటకం. రోస్ట్ చేసిన చికెన్ ఎక్కువగా తింటూ ఉంటారు. అందులో ఒకటి చికెన్ 65. ఈ చికెన్ 65 చేస్తున్నప్పుడు ఎక్కువ సేపు నూనెలో వేసి ఎక్కువసేపు వేయించినట్లయితే, అది క్యాన్సర్ కారకాలను సృష్టించి, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి క్యాన్సర్ రాకుండా ఉండాలంటే చికెన్ ఎప్పుడూ తక్కువ వేడి మీద ఉడికించాలి.

చేప గ్రేవీలో తినడానికి ఇష్టపడే వారి కంటే చేపలను వేయించి తినడానికి ఇష్టపడే వారు ఎక్కువ. చేపలను ఇలా ఉడకబెట్టేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే చేపలను అధిక వేడి మీద ఎక్కువసేపు ఉడికించడం వల్ల క్యాన్సర్‌కు కారణమయ్యే హానికరమైన క్యాన్సర్ కారకాలు విడుదలవుతాయి. కాబట్టి వీలైనంత తక్కువ ఉష్ణోగ్రత వద్ద చేపలను ఉడికించాలి.

## మన పూర్వీకులకు కొండలను పిండి చేసే శక్తినిచ్చిన ఫుడ్ ఇదే..

మనందరికీ పులిహోర గురించి తెలిసి ఉంటది కానీ మెలహోర గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసి ఉంటది. మొలహోర చాలా పాలకాలం నాటి వంట. వందల ఏళ్లుగా పండుగలు, ప్రత్యేక సందర్భాలలో దీనిని చేసుకొని తినేవాళ్లు. మన పూర్వీకులు ఆరోగ్యంగా ఉండేందుకు కారణమైన వంటల్లో ఈ మొలహోర కూడా ఒకటి. కొంచెం స్పైసీగా,కొంచెం కమ్మగా ఎంత తిన్నా ఇంకా తినాలనిపించే ఈ అద్భుతమైన పాతకాలం నాటి వంటను మీరు మీ ఇంట్లో ట్రై చేయాలనుకుంటే దీని తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

మొలహోర తయారీకి కావాల్సిన పదార్థాలు -బియ్యం -పచ్చికొబ్బరి -ఉప్పు -జీడిపప్పు -మిరియాలు -నెయ్యి -ఇంగువ

మొలహోర తయారీ విధానం -ముందుగా అన్నం వండుకోడానికి వాడే 1 కప్పు రైస్ ని అరగంట సేపు నానబెట్టండి. తర్వాత ఒక కొబ్బరి చిప్పను తీసుకొని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి మిక్సీ గిన్నెలో వేసి ఇందులోనే బియ్యం కొలిచిన కప్ తో 3 కప్పుల వేడి నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. -తర్వాత ఈ మిశ్రమాన్ని ఓ గిన్నెలోకి వడకట్టి తీసుకోండి. వడకట్టగా వచ్చిన కొబ్బరిపిప్పిని మళ్లీ మిక్సీ గిన్నెలో వేసి గ్రైండ్ చేసి తర్వాత దాన్ని కూడా వడకట్టుకోవాలి, -ఇప్పుడు అన్నం వండుకోడానికి గిన్నెతీసుకొని అందులో నానబెట్టిన బియ్యం, వడకట్టగా వచ్చిన కొబ్బరిపాలను 5 కప్పులను పోయాలి. ఇందులోనే రుచికి సరిపడా ఉప్పు వేసి స్టవ్ మీద పెట్టి మీడియం మంట మీద ఉడకనివ్వాలి. -కొద్దిసేపు ఉడికి దగ్గరపడిన తర్వాత మూతపెట్టి మంటను సిమ్ లో ఉంచండి. మధ్య మధ్యలో మూత తీసి కలుపుతూ ఉడికించండి. -అన్నం కొంచెం జారుగా ఉన్నప్పుడే స్టవ్ ఆఫ్ చేసేయండి. -ఇప్పుడు 2 స్పూన్ల మిరియాలను కచ్చాపచ్చాగా దంచి పక్కనపెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి 3 స్పూన్ల నెయ్యి వేసి ఇందులోనే జీడిపప్పులు వేయించుకోండి. -జీడిపప్పులు కొద్దిగా వేగిన తర్వాత అందులో కరివేపాకు, దంచి పెట్టుకున్న మిరియాల పొడి, పావు స్పూన్ ఇంగువ వేసి కలుపుకోండి. -ఈ తాలింపుని వండిన కొబ్బరిపాల అన్నంలో వేసి మెత్తం కలిసేలా కలుపుకోండి. అంతే మొలహోర రెడీ.






## గోంగూర చికెన్ నిల్వ పచ్చడి..



**గోంగూర చికెన్ నిల్వ పచ్చడి..చూస్తే నోరూరిపోతుంది,తింటే అద్భుతంగా ఉంటుంది. దీనిని వేడి వేడి అన్నంలో వేసుకొని తింటే నా సామి రంగా మాటల్లో చెప్పలేని అనుభూతి అంతే. ముఖ్యంగా చలికాలంలో వేడి అన్నంలో ఇది కలుపుకొని తింటుంటే ఇంక ఏమైనా ఉంటుందా చెప్పండి. అయితే ఈ గోంగూర చికెన్ నిల్వ పచ్చడిని తయారు చేసుకోడానికి ఏమేం పదార్థాలు** కావాలి,తయారీ విధానం వంటి వివరాలను ఇక్కడ చూసేయండి.

గోంగూర చికెన్ నిల్వ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు -అర కేజీ చికెన్ -పావు కేజీ గోంగూర -చింతపండు -జీలకర్ర -మెంతులు -ఆవాలు -ధనియాలు -దాల్చిన చెక్క -లంగం -ఆయిల్ -పసుపు -ఉప్పు -కారం -అల్లం వెల్లుల్లి పేస్ట్.

**గోంగూర చికెన్ నిల్వ పచ్చడి తయారీ విధానం:** ముందుగా ఒక గిన్నె తీసుకొని అందులో 250 గ్రాముల గొంగూర వేసి బాగా శుభ్రంగా కడగండి. -కడిగిన గోంగూరని వడగిన్నెలో వేసి నీరు అంతా పోయిన తర్వాత పొడి గుడ్డ మీద వేసి బాగా ఆరబెట్టండి. -ఆరిన గోంగూరని చిన్న ఆకులుగా కట్ చేసుకొని దాన్ని ఓ బౌల్ లో వేసి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు ఓ చిన్న గిన్నెలో నిమ్మకాయ సైజ్ అంత చింతపండు వేసి కొంచెం వేడినీళ్లు అందులో పోసి నానబెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి అర టీ గ్లాస్ వేరుశెనగ నూనె పోసి అది వేడెక్కిన తర్వాత అందులో కట్ చేసి పెట్టుకున్న గోంగూర్ మొత్తం వేసి మంటను మీడి యం ఫ్లేమ్ లో పెట్టి 1-2 నిమిషాలు కలుపుతూ వేయిం చుకోండి. -గోంగూర బాగా వేగిన తర్వాత ముందుగా నానబెట్టుకున్న చింతపండు రసం ఇందులో వేసి కలపండి. మంటలను లో ఫ్లేమ్ లో పెట్టి ఆయిల్ సపరేట్ అయ్యేవరకు కలుపుతూ వేయించుకోండి. -ఇప్పుడు ఇందులోనే అర గ్లాస్ ఆయిల్ పోసి కలుపుతూ వేయించుకోండి. ఆయిల్ పూర్తిగా సపరేట్ అయిన తర్వాత పాన్ ని దించేసి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద మరో బాండీ పెట్టి అందులో అర టేబుల్ స్పూన్ ధనియాలు, అర టేబుల్ స్పూన్ జీలకర్ర, అర టీ స్పూన్ మెంతులు,1 ఇంచు చెక్క, 4 లవంగ మొగ్గలు వేసి దోరగా వేయించుకోండి. తర్వాత వీటిని మిక్సీ గిన్నెలో వేసి మెత్తని పొడిగా చేసుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 టీ గ్లాస్ వేరుశెనగ నూనె పోసి అది వేడెక్కిన తర్వాత అందులో శుభ్రంగా కడుక్కున్న అర కేజీ బోన్ లెస్ చికెన్,అర టీ స్పూన్ పసుపు,1 టీస్పూన్ ఉప్పు వేసి చికెన్ లోని నీరు మొత్తం ఇంకిపోయి ఆయిల్ సపరేట్ అయ్యేంతవరకు మంటలను హై ఫ్లేమ్ లో పెట్టి ఉడికించుకోండి. -తర్వాత ఇందులో 2 టీ స్పూన్ల అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకొని అది పచ్చి వాసన పోయే వరకు వేపుకొని స్టవ్ ఆఫ్ చేసేయండి. -చికెన్ ముక్కలు చల్లారిన తర్వాత అందులో ముందుగా మిక్సీలో గ్రైండ్ చేసి ఉంచుకున్న మసాలా పొడి, 5 టేబుల్ స్పూన్ల కారం,సరిపడా ఉప్పు వేసి బాగా కలిపిన తర్వాత ఇందులోనే వేయించుకున్న గోంగూర వేసి బాగా కలపండి.గోంగూర చికెన్ నిల్వ పచ్చడి రెడీ.

## హెూటల్ స్టైల్ చికెన్ టిక్కా



వీకెండ్‌లో చాలా మంది రెస్టారెంట్లకు వెళ్ళడానికి ఇష్టపడుతుంటారు. అలా రెస్టారెంట్లకు వెళ్ళినప్పుడు చాలా మంది చికెన్ స్నాక్స్, చికెన్ స్టార్టర్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. అందులో మొదటి వరుసలో ఉండేది చికెన్ టిక్కా. ఈ చికెన్ టిక్కా ఎంతో రుచికరంగా నోట్లో పెట్టుకుంటేనే కరిగిపోయే విధంగా ఉంటుంది. దీనిని మనం ఇంట్లో కూడా తయారు చేసుకోవచ్చు. చాలా సులభమైన పద్ధతిలో క్షణాల్లోనే దీనిని సిద్ధం చేసుకోవచ్చు. అయితే దీనికి కావాల్సిన పదార్థాలు ఏంటి? ఏ విధంగా దీనిని చేసుకోవాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

చికెన్ టిక్కా తయారీకి కావాల్సిన పదార్థాలు

బోన్‌లెస్ చికెన్ పెరుగు కారం ఉప్పు పసుపు అల్లం వెల్లుల్లి పేస్ట్ గరం మసాలా నిమ్మరసం ధనియాల పొడి కసూరి మేథీ బిర్యానీ మసాలా మిరియాల పొడి శనగ పిండి నూనె చికెన్ టిక్కా తయారీ విధానం ఈ చికెన్ టిక్కాను ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. మ్యారినేట్ సరిగ్గా చేసుకుంటే ఇంట్లో చేసుకునే చికెన్ టిక్కా హెూటల్‌లో వాటికంటే మరింత రుచికరంగా ఉంటుంది. అలా చేసుకోవడానికి ముందుగా.. చికెన్‌ను శుభ్రంగా కడుక్కొని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో ఇప్పుడు పెరుగు, కారం, ఉప్పు, పసుపు, అల్లం వెల్లుల్లి పేస్ట్, గరం మసాలా, నిమ్మరసం, ధనియాల పొడి, కసూరి మేథీ, శనగ పిండి, మిరియాల పొడి, బిర్యానీ మసాలా వేసుకోవాలి. ఇప్పుడు మనం వేసుకున్న మసాలాలు అన్నీ ఆ చికెన్‌కు పట్టుకునే విధంగా బాగా కలుపుకోవాలి. ఆ మసాలాలు మొత్తం చికెన్‌కు పట్టుకోవడానికి ఒక గంట పాటు మ్యారినేట్ చేసుకున్న చికెన్‌ను పక్కన పెట్టుకోవాలి. సాధారణంగా ఈ చికెన్ టిక్కాను కట్టెల పొయ్యి మీద చేసుకుంటేనే రుచి అద్భుతంగా ఉంటుంది. వీలైతే కట్టెల పొయ్యి మీదే చేసుకోవడానికి ప్రయత్నించండి. లేని యెడల గ్యాస్‌పైన కూడా చేసుకోవచ్చు. అలా ఒక గంట పాటు మ్యారినేట్ అయిన చికెన్‌ను తీసుకొని ఇనుప చువ్వల్లో గుచ్చుకోవాలి. ఆ తరువాత బొగ్గుల మంట మీద ఆ చికెన్ ముక్కలను రెండు వైపులా బాగా కాలే విధంగా నూనె పూసుకుంటూ కాల్చుకోవాలి. రెండు వైపులా సరిగ్గా కాలే వారకు కాల్చుకోవాలి. అప్పుడే ముక్క బాగా ఉడుకుతుంది. రుచి అద్భుతంగా ఉంటుంది. గ్యాస్‌పైన చేసుకోవాలని అనుకునే వ్యక్తులు పెనం పెట్టి, కొద్దిగా ఆయిల్ రాసి, ఆ తరువాత చికెన్ ముక్కలను దానిపై ఉంచి బాగా కాల్చుకోవాలి. చికెన్ ముక్కలను కొంచెం కొంచెం నూనె రాస్తూ రెండు వైపులా బాగా కాల్చుకుంటే ఎంతో రుచికరమైన చికెన్ టిక్కా సిద్ధమైనట్లే.

# సినిమా న్యూస్



## సమంతకు మల్టీప్లెక్స్ ఓకే.. సింగిల్ స్క్రీన్స్ సంగతేంటి?



సమంత నటించిన మా ఇంటి బంగారం సినిమా జూన్ 19న థియేటర్లలో సందడి చేయబోతున్న విషయం తెలిసిందే. ఒకే రోజులో ఏకంగా నలభై ఇంటర్వ్యూలు ఇచ్చి సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడంలో ఆమె సక్సెస్ అయింది. రిలీజ్ డేట్ దగ్గర పడటంతో ఈ భారీ ప్రమోషన్స్ వల్ల అడ్వాన్స్ బుకింగ్స్ కు మంచి బజ్ క్రియేట్ అయింది. రెండు రోజుల ముందుగానే టికెట్ సేల్స్ మొదలవడంతో ప్రస్తుత ఆడియన్స్ స్పందన ఎలా ఉందో ఒక క్లారిటీ వస్తోంది. ప్రస్తుత అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ చూస్తుంటే ప్రధాన నగరాల్లోని మల్టీప్లెక్స్ థియేటర్లలో సమంత క్రేజ్ బాగానే పనిచేస్తున్నట్లు అర్థమవుతోంది. మల్టీప్లెక్స్ లోని ఎర్లీ మార్నింగ్ షోలకు సంబంధించి టికెట్లు ఫాస్ట్ గా అమ్ముడవుతూ దాదాపు అన్నీ ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ఒక మంచి ఫ్యామిలీ యాక్షన్ కామెడీ కథతో వస్తుండటంతో అర్బన్ ఆడియన్స్ సినిమా చూడటానికి ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. మల్టీప్లెక్స్ ప్రేక్షకులకు కావాల్సిన కంటెంట్ ఇందులో ఉందనే నమ్మకం బుకింగ్స్ చూస్తుంటే అర్థమవుతుంది. కానీ అసలు సమస్య అంతా సింగిల్ స్క్రీన్స్ దగ్గరకు వచ్చేసరికి మొదలైంది. ఇక్కడ పరిస్థితి మల్టీప్లెక్స్ కు పూర్తిగా భిన్నంగా ఉంది. మెయిన్ మాస్ సెంటర్స్ లో మా ఇంటి బంగారం సినిమాకు ఆశించిన స్థాయిలో టికెట్లు తెగడం లేదు. సింగిల్ స్క్రీన్స్ లో బుకింగ్స్ చాలా డల్ గా సాగుతున్నాయి. ప్రమోషన్స్ గట్టిగానే చేసినా మాస్ జనాలకు సినిమా ఇంకా పూర్తి స్థాయిలో కనెక్ట్ అయినట్లు లేదు. ఇక సినిమా రిలీజ్ రోజున థియేటర్లకు వచ్చి టిక్కెట్లు కొంటేనే సింగిల్ స్క్రీన్స్ పరిస్థితి మెరుగుపడుతుంది. అయితే కేవలం ఎర్లీ మార్నింగ్ షోలు ఫుల్ అయితేనే సినిమా కమర్షియల్ గా హిట్ అయినట్లు కాదు. ఉదయం ఆటలతో పాటు మధ్యాహ్నం, రాత్రి ఆటలకు కూడా మల్టీప్లెక్స్ లో కచ్చితంగా జనాలు కంటిన్యూ అవ్వాలి. మార్నింగ్ షో టాక్ మీదనే ఆ తర్వాత షోల కలెక్షన్స్ పూర్తిగా ఆధారపడి ఉంటాయి. సినిమాకు పాజిటివ్ టాక్ రాకపోతే మధ్యాహ్నం ఆటల నుంచి మల్టీప్లెక్స్ థియేటర్లలో కూడా ఆక్యుపెన్సీ డ్రాప్స్ కనిపించే ప్రమాదం ఉంది. బాక్సాఫీస్ దగ్గర సమంతకు ఇప్పుడున్న అతిపెద్ద ప్లస్ పాయింట్ ఏంటంటే ఎలాంటి గట్టి పోటీ లేకపోవడం. మరోవైపు అఖిల్ లెనిన్ సినిమా జూలై 10కి షిఫ్ట్ అవ్వడంతో మా ఇంటి బంగారం సినిమాకు ఏకంగా రెండు వారాల పాటు సోలో రన్ దొరికింది. ఫోకస్ మొత్తం సామ్ పైనే ఉంటుంది. మొదటి రోజు మౌత్ టాక్ బాగుంటే చాలు సింగిల్ స్క్రీన్స్ లో కూడా టిక్కెట్లు తెగుతాయి.

## గ్లామర్ వర్కౌట్ కాలేదా.. బుకింగ్స్ ఎందుకింత డల్?



నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటించిన లేటెస్ట్ బాలీవుడ్ మూవీ కాక్టెయిల్ 2 జూన్ 19న థియేటర్లలోకి వస్తోంది. 2012లో వచ్చిన సూపర్ హిట్ కాక్టెయిల్ సినిమాకు సీక్వెల్ గా హోమి అదజానియా ఈ రొమాంటిక్ కామెడీని తెరకెక్కించారు. షాహిద్ కపూర్, కృతి సనన్ లతో పాటు రష్మిక ఇందులో మెయిన్ లీడ్ లో నటించింది. ఇక కాంబినేషన్ కు నార్త్ లో క్రేజ్ ఉన్నప్పటికీ ఇక్కడ సీన్ వేరేలా ఉంది. ఈ సినిమాకు సంబంధించి మన రెండు తెలుగు రాష్ట్రాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ చూస్తుంటే ట్రేడ్ వర్గాలకు దిమ్మతిరిగిపోతోంది. హైదరాబాద్ లాంటి మెగా సిటీలోనే ఈ సినిమాకు టికెట్ సేల్స్ చాలా ఘోరంగా ఉన్నాయి. ఒక్కో స్క్రీన్ కి కనీసం 10 నుంచి 15 టికెట్లు కూడా తెగడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విజయవాడ, వైజాగ్ లాంటి మేజర్ సెంటర్స్ లో కూడా ఈ సినిమాను పట్టించుకునే జనమే కరువయ్యారు. వైజాగ్ లో నార్త్ ఇండియన్ పబ్లిక్ ఎక్కువగా ఉన్నప్పటికీఅక్కడ కూడా థియేటర్ల దగ్గర ఎలాంటి బజ్ కనిపించడం లేదు. నిజానికి ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ 'ఎ' సర్టిఫికేట్ ఇచ్చింది. రష్మిక, కృతి సనన్ ల గ్లామర్ షోతో పాటు లిప్ లాక్స్, డబుల్ మీనింగ్ లాంటి 18ం కంటెంట్ ఇందులో గట్టిగానే ఉంది. అసలైతే ఇలాంటి బోల్డ్ ఎలిమెంట్స్ ఉన్న సినిమాలకు యూత్ లో గట్టి క్రేజ్ ఉంటుంది. కానీ కాక్టెయిల్ 2 విషయంలో ఆ బోల్డ్ నెస్ ఏదీ ఆడియన్స్ ను థియేటర్లకు లాగలేకపోతోంది. ఇక గ్లామర్ ఉంటే సరిపోదు సరైన రీచ్ కూడా ఉండాలని ఈ అర్థమవుతుంది. ఈ రేంజ్ లో బుకింగ్స్ డ్రాప్ అవ్వడానికి మెయిన్ రీజన్ ప్రమోషన్స్ సరిగ్గా చేయకపోవడమే. బాలీవుడ్ మేకర్స్ ఈ సినిమాను సౌత్ మార్కెట్ లో ప్రమోట్ చేయడాన్ని చాలా లైట్ తీసుకున్నారు. రష్మిక లాంటి స్టార్ హీరోయిన్ ఉన్నా కూడా మన దగ్గర కనీస స్థాయిలో ఈవెంట్స్ ప్లాన్ చేయలేదు. షాహిద్ కపూర్, రష్మిక కపుల్‌గా నటిస్తున్న ఈ మోడరన్ లవ్ ట్రయాంగిల్ స్టోరీ గురించి చాలామందికి ఇంకాక్లారిటీనే లేదు. ఇక గ్లామర్ ఉంటే సరి పోదు సరైన రీచ్ కూడా ఉండాలని ఈ అర్థమవుతుంది. ఈ రేంజ్ లో బుకింగ్స్ డ్రాప్ అవ్వడానికి మెయిన్ రీజన్ ప్రమోషన్స్ సరిగ్గా చేయకపోవడమే. బాలీవుడ్ మేకర్స్ ఈ సినిమాను సౌత్ మార్కెట్ లో ప్రమోట్ చేయడాన్ని చాలా లైట్ తీసుకున్నారు. రష్మిక లాంటి స్టార్ హీరోయిన్ ఉన్నా కూడా మన దగ్గర కనీస స్థాయిలో ఈవెంట్స్ ప్లాన్ చేయలేదు. షాహిద్ కపూర్, రష్మిక కపుల్ గా నటిస్తున్న ఈ మోడరన్ లవ్ ట్రయాంగిల్ స్టోరీ గురించిచాలా మందికి ఇంకా క్లారిటీనే లేదు.

## యూనిఫాం నుంచి గ్లామర్ వరకూ.. ఎయిర్‌హోస్టెస్‌లుగా చేసి హీరోయిన్ గా గుర్తింపు..



ఆకాశంలో విమానాల్లో ప్రయాణికులకు సేవలు అందించే ఎయిర్‌హోస్టెస్ ఉద్యోగాన్ని వదిలేసి, వెండితెరపై హీరోయిన్లుగా మెరిసిపోవడం అంటే మామూలు విషయం కాదు. తాజాగా వద్దే నవీన్ 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరోయిన్ రాశీ సింగ్ ఎయిర్‌హోస్టెస్ స్టైల్‌లో స్పీచ్ ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. నటి కాకముందు ఆమె ఎయిర్‌హోస్టెస్‌గా పనిచేశారు. ఆమెలాగే గ్లామర్ ప్రపంచంలోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ అయిన మరికొందరు ముద్దుగుమ్మల క్రేజీ జర్నీ మీకోసం..ఎయిర్‌హోస్టెస్ టు హీరోయిన్.. రాశీ సింగ్: రాయ్‌పూర్‌కు చెందిన రాశీ సింగ్ నటి అవ్వకముందు ప్రముఖ 'ఇండిగో' ఎయిర్‌లైన్స్‌లో ఎయిర్‌హోస్టెస్‌గా వర్క్ చేశారు. ఆ తర్వాత 2019లో 'జెమ్' అనే సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. తాజాగా జరిగిన తన కొత్త సినిమా ఈవెంట్‌లో ఆమె ఎయిర్‌హోస్టెస్ స్టైల్‌లో అనౌన్స్‌మెంట్ చేస్తూ స్పీచ్ ఇచ్చి అందరిని అలరించారు. కింగ్‌ఫిషర్ నుంచి టాలీవుడ్ దాకా.. వాణీ భోజన్: సౌత్ ఇండియాలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి వాణీ భోజన్ కూడా ఒకప్పుడు ఎయిర్‌హోస్టెస్‌గా చేశారు. ఆమె 'కింగ్‌ఫిషర్', 'ఇండిగో' లాంటి టాప్ ఎయిర్‌లైన్స్‌లో పనిచేశారు. ఆ తర్వాత ఆ జాబ్ వదిలేసి మోడలింగ్‌లోకి వచ్చారు. ఇక తెలుగులో విజయ్ దేవరకొండ ప్రొడక్షన్‌లో వచ్చిన 'మీకు మాత్రమే చెప్తా' సినిమాతో పాటు తమిళంలో 'ఓ మై కడవులే' లాంటి సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. షారుఖ్ ఖాన్ మూవీ హీరోయిన్‌గా గుర్తింపు పొందిన విద్యా మాల్వాడే, సినిమాల్లోకి రాకముందు ఎయిర్‌హోస్టెస్‌గా పనిచేశారు. తర్వాత మోడలింగ్‌పై ఆసక్తితో గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టారు. షారుక్ నటించిన చక్ దే ఇండియా హాకీ టీమ్ కెప్టెన్‌గా నటించి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం పలు బాలీవుడ్ సినిమాల్లో నటించారు. పంజాబీ ఇండస్ట్రీ క్వీన్.. సోనమ్ బజ్వా: ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న సోనమ్ బజ్వా కూడా మొదట్లో ఎయిర్‌హోస్టెస్‌గా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత మోడలింగ్ వైపు అడుగులు వేసి హీరోయిన్‌గా మారారు. పంజాబీ సినీ ఇండస్ట్రీలో 'పంజాబ్ ఎల్‌ఓఎల్', 'అర్దబ్ ముతియారన్' వంటి సినిమాలతో టాప్ స్టార్‌గా ఎదిగారు. టాలీవుడ్‌లో కూడా 'ఆటాడుకుందాం రా' సినిమాలో ఒక స్పెషల్ సాంగ్‌లో మెరిశారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నుంచి స్టార్ హీరోయిన్‌గా.. తాప్సీ పన్ను: వీరంతా ఎయిర్‌హోస్టెస్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వస్తే.. టాలీవుడ్, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ తాప్సీ పన్ను మాత్రం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉండేవారు. చదువు పూర్తి కాగానే ఒక కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించారు. కానీ ప్యాషన్ కోసం ఆ జాబ్ వదిలేసి మోడలింగ్, ఆపై సినిమాల్లోకి వచ్చారు. తెలుగులో 'ఝుమ్మంది నాదం'తో కెరీర్ స్టార్ట్ చేసి, బాలీవుడ్‌లో 'పింక్', 'థప్పడ్' వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో స్టార్ డమ్ తెచ్చుకున్నారు. ఒక వైపు ఎయిర్‌హోస్టెస్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల లాంటి ప్రొఫెషనల్ లైఫ్‌ను లీడ్ చేస్తూనే.. తమ మనసుకు నచ్చిన గ్లామర్ ప్రపంచంలోకి అడుగుపెట్టి ఈ భామలు అద్భుతాలు సృష్టించారు. కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కష్టపడితే ఏ రంగంలోనైనా సక్సెస్ సాధించవచ్చని ఈ హీరోయిన్లు నిరూపించారు.

## ఫేడౌట్ అనుకుంటే బౌన్స్ బ్యాక్.. నివేదా క్రేజీ లైనప్



టాలీవుడ్ లో హీరోయిన్ల కెరీర్ గ్రాఫ్ ఎప్పుడు ఎలా మారుతుందో అంచనా వేయడం చాలా కష్టం. ఒకట్రెండు ఫ్లాపులు పడినా లేదా కాస్త గ్యాప్ వచ్చినా ఇక ఫేడౌట్ అయిపోయారని ఈజీగా డిసైడ్ చేసేస్తారు. టాలెంటెడ్ బ్యూటీ నివేదా పేతురాజ్ విషయంలో కూడా రీసెంట్ గా ఇలాంటి కామెంట్స్ గట్టిగానే వినిపించాయి. తెలుగులో ఆమెకు అవకాశాలు దాదాపు తగ్గిపోయాయనే టాక్ నడుస్తున్న టైమ్ లో.. సడెన్ గా రెండు భారీ ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టి ఇండస్ట్రీకి పెద్ద షాక్ ఇచ్చింది. గతంలో మెంటల్ మదిలో, చిత్రలహరి, బ్రోచేవారెవరురా, అల వైకుంఠపురములో లాంటి సక్సెస్ ఫుల్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్ కు ఆ తర్వాత ఆశించిన స్థాయిలో సరైన బ్రేక్ రాలేదు. ఆమె కెరీర్ పూర్తిగా స్లో అయిపోయినట్లే అనిపించింది. రీసెంట్ గా వచ్చిన సింగ్ గీతం సినిమాలో కూడా ఆమె కేవలం ఒక చిన్న క్యామియో రోల్ కే పరిమితం అయింది. దీంతో ఆల్మోస్ట్ ఆమె కెరీర్ గ్రాఫ్ పడిపోయిందా అనేలా కామెంట్స్ వచ్చాయి. కానీ ఆమె ప్లానింగ్ వేరేలా ఉంది. విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో రాబోతున్న ఆదర్శ కుటుంబం సినిమాలో నివేదా ఒక క్రేజీ ఛాన్స్ దక్కించుకుని అందరి దృష్టి తనవైపు తిప్పుకుంది. త్రివిక్రమ్ సినిమాల్లో లేడీ క్యారెక్టర్స్ కు ఎంత ఇంపార్టెన్స్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ ప్రాజెక్ట్ లో ఆమె రోల్ చాలా పవర్ ఫుల్‌గా, సెకండ్ హాఫ్ లో కథను మలుపు తిప్పేలా ఉండబోతోందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా ఆఫర్ ఆమె కెరీర్ కు ఒక పెద్ద బూస్ట్ లాంటిది. వెంకటేష్ సినిమా ఛాన్స్ తోనే ఫ్యాన్స్ కు సర్ ప్రైజ్ ఇచ్చిన నివేదా.. ఇప్పుడు ఏకంగా మరో మెగా ఆఫర్ కూడా తన ఖాతాలో వేసుకున్నట్లు తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న మెగా158 ప్రాజెక్ట్ లో ఒక ముఖ్యమైన పాత్రకు ఎంపికైనట్లు తెలుస్తోంది. చిరంజీవి, యంగ్ హీరోయిన్ అనస్వర రాజన్ తండ్రీకూతుళ్లుగా నటిస్తున్న ఈ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలో నివేదాకు ఒక మంచి రోల్ దొరకడం నిజంగా ఆమె లక్ అనే చెప్పాలి. ఒకప్పుడు ఆఫర్స్ తగ్గినప్పుడు ఏది పడితే అది చేసుకుంటూ పోకుండా కాస్త గ్యాప్ తీసుకుని మంచి కంటెంట్ ఉన్న సినిమాల కోసం వెయిట్ చేయడం నివేదాకు ఇప్పుడు బాగా కలిసొచ్చింది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma